జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం


ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా


పార్టీలోకి చేరిన వారితో వీరాంజనేయులు, ఆలూరు సాంబశివారెడ్డి

- ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

బుక్కరాయసముద్రం: సంక్షేమ పథకాల ప్రదాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామని శింగనమల వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వీరాంజనేయులు కోరారు. మండలంలోని కొట్టాలపల్లి, రాఘవేంద్ర కాలనీ, బీజేపీ కాలనీ, బోయ కొట్టాల, భద్రంపల్లి, గోవిందపల్లి, జంత లూరు గ్రామాల్లో గురువారం ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్యతో కలసి ఆయన చేపట్టిన ఎన్నికల ప్రచారం హోరెత్తిపోయింది. ఎక్కడ చూసినా ప్రజాభిమానంతో వీరాను పూల మాలలతో స్వాగతం పలికారు. కొట్టాలపల్లిలో ఉదయం 7.30 గంటల నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారం ప్రారంభించారు. వీరా మాట్లాడుతూ చంద్రబాబు పాలన మోసపూరితమన్నారు. అధికారంలోకి రావడానికి ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో నమ్మించి మోసం చేశారన్నారు. చంద్రబాబు పాలనలో ఒక్క శాశ్వత పథకం అయినా కొనసాగుతోందా అని ప్రశ్నించారు. మహానేత వైఎస్సార్ ప్రవేశ పెట్టిన 108 సర్వీసులు, విద్యార్థుల కోసం ప్రవేశ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర పథకాలు చంద్రబాబు పాలనలోనే కాకుండా నేటికీ కొనసాగుతున్నాయన్నారు.

వివక్ష చూపని జగనన్న ప్రభుత్వం

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 99 శాతం హామీలు నెరవేర్చారన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి కులమతాలు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించారన్నారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలను సంక్షేమ పథకాలకు దూరం చేశారన్నారు. జగనన్న చేపట్టిన పథకాల వల్లే రాష్ట్రంలో మళ్లీ అధికారం చేపట్టబోతున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

మండలంలోని భద్రంపల్లిలో 10 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చెరుకూరి వెంకటేష్, చెరుకూరి వెంకటరాముడు, బుల్లే ఉపేంద్ర, బుల్లే రామాంజనేయులు తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్, పార్టీ మండల కన్వీనర్ అంకే నరేష్, సర్పంచులు పార్వతి, రాములమ్మ, లక్ష్మీదేవి, నాయకులు ఆలూరి రమణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మారుతీనాయుడు, కొర్రపాడు రాధా మనోహర్‌రెడ్డి, భారెడ్డి, ముసలన్న, రామచంద్రారెడ్డి, కేశవరెడ్డి, పుల్లారెడ్డి, విజయ్‌మోహన్‌రెడ్డి, రాజు, అమర్‌నాథ్‌రెడ్డి, ఎర్రినాగప్ప, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పచ్చని గ్రామాల్లో జేసీ సోదరుల చిచ్చు


చింతలచెరువులో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి స్వాగతం పలుకుతున్న ప్రజలు


క్రిష్టిపాడు బహిరంగ సభలో మాట్లాడుతున్న నదీం, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

- వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం.
- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, నదీం

పెద్దవడుగూరు: తాడిపత్రి నియోజకవర్గంలోని పచ్చని గ్రామాల్లో జేసీ సోదరులు ఆధిపత్యం కోసం చిచ్చు పెట్టి నాశనం చేస్తున్నారని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహమ్మద్ మండిపడ్డారు. గురువారం మండలంలోని కోనాపురం, రావులుడికి, చింతలచెరువు, తెలికి, మేడిమాకుపల్లి, కండ్లగూడూరు, దిమ్మగుడి, చిన్నవడుగూరు, లక్ష్మంపల్లి, మల్లేనిపల్లి, ముప్పాలగుత్తి, బుర్నాకుంట కడదరగుట్టపల్లి, క్రిష్టిపాడు గ్రామాల్లో వారు ప్రచారం నిర్వహించారు. క్రిష్టిపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని, ఎన్నికల్లో దగా కోరు టీడీపీ నాయకులకు ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు. వారికి ఓటు వేస్తే ఆధిపత్యం కోసం ఎంతటి దారుణాలకైనా తెగబడుతారన్నారు. క్రిష్టిపాడులో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరగ్గా అక్రమంగా కేసులు బనాయించారన్నారు. 2004లో టీడీపీ నాయకులు బీజేపీతో పొత్తు పెట్టుకుని మరీ కేంద్ర మంత్రిపై రాళ్లు వేయించిన సంఘటనను గుర్తు పెట్టుకోవాలన్నారు. టీడీపీ నాయకులను గెలిపిస్తే రాష్ట్రంలో అరాచకాలు చెలరేగిపోతాయన్నారు. పింఛన్లను వలంటీర్లు ఇస్తే ఎక్కడ తమకు ఓటు వేయకుండా పోతారనే ఉద్దేశ్యంతో చంద్రబాబు తన అనుచరుడు నిమ్మగడ్డతో పిటీషన్ వేయించి వృద్ధులు, వితంతువులను, వికలాంగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన వెంటనే మళ్లీ వలంటీర్లు ఇళ్ల వద్దకే వచ్చి పింఛన్లు అందజేస్తారన్నారు. టీడీపీ మేనిఫెస్టోను బీజేపీ నాయకులు కూడా ముట్టుకోలేదంటే..అది ఎంత తప్పుడు మేనిఫెస్టోనో తెలుస్తోందన్నారు. తాడిపత్రిలో కాలేజీకి కాంపౌండ్ కడుతుంటే.. తనకు ఎక్కడ మంచి పేరు వస్తుందోనని కోర్టులో పిటీషన్ వేయించి అభివృద్ధి పనులు జరుగకుండా అడ్డుకున్న దార్మార్గుడు జేసీ ప్రభాకర్‌రెడ్డి అని అన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన ఇలా..

పెద్దవడుగూరు: మండలంలోని ఎ.తిమ్మాపురం, అప్పేచర్ల, వీరేపల్లి, జి.వెంకటాంపల్లి, విరుపాపురం, గుత్తి అనంతపురం, కాశేపల్లి, మిడుతూరు, పెద్దడుగూరులో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల నాయకులు తెలిపారు. పార్టీశ్రేణులు హాజరు కావాలన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టండి


ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకుడు ఫయాజ్‌బాషా

తాడిపత్రి అర్బన్: ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకుడు హీరాపురం ఫయాజ్‌బాషా కోరారు. గురువారం ఆయన పట్టణంలోని వడ్లపాలెం, శాస్త్రీ నగర్, బుక్కపట్నం వీధుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫయాజ్‌బాషా ఇంటింటికీ వెళ్లి జగన్‌ను మళ్ళీ సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక


పార్టీలో చేరిన వారితో కేతిరెడ్డి రమాదేవి

తాడిపత్రిరూరల్: స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే సతీమణి కేతిరెడ్డి రమాదేవి సమక్షంలో 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. పట్టణ సమీపంలోని ఆర్డీటీ కాలనీకి చెందిన లక్ష్మీదేవి ఆధ్వర్యంలో 30 కుటుంబాల వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరామని వారు తెలిపారు.

పెద్దారెడ్డిని గెలిపించండి


ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాస్కులు ధరించిన వారితో రమేష్‌రెడ్డి

తాడిపత్రిరూరల్: పట్టణంలోని 28వ వార్డులో గురువారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఓటు వేయాలని కోరారు. టీడీపీ నాయకుల మాటలను నమ్మి సంక్షేమాన్ని పోగొట్టుకోవద్దన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలన్నారు. వార్డులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాస్కులు ధరించిన వారు ఆయనకు స్వాగతం పలికారు.

ఫ్యాక్షన్ గ్రామాల్లో కవాతు

యల్లనూరు: ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గిరిబాబు హెచ్చరించారు. మండలంలోని మేడికుర్తి, నిట్టూరు గ్రామాల్లో పోలీసులు, బీఎస్ఎఫ్ బలగాలు కవాతు నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉంటే స్టేషన్‌కు రావాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శనగలగూడూరులో తనిఖీ

పుట్లూరు: మండలంలోని శనగలగూడూరు గ్రామంలో గురువారం సీఐ సుబ్రమణ్యం సిబ్బందితో కలసి తనిఖీలు చేపట్టారు. గ్రామంలోని వివాదాస్పద వ్యక్తుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. అలాగే వాహనాలను తనిఖీ చేశారు. ఎస్ఐ హేమాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

వీరాను గెలిపించి సెంటిమెంట్ నిరూపిద్దాం


మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి


హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

- ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల: శింగనమల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను గెలిపించి, శింగనమల సెంటిమెంట్‌ను నిరూపిద్దామని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. గురువారం శింగనమలలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ ప్రచారం చేయాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ఇచ్చిన ఎన్నికల హామీలన్నీ నెరవేర్చారన్నారు. పార్టీలు, కులమత బేధం లేకుండా సంక్షేమపథకాలు అందించారన్నారు. టీడీపీ మేనిఫెస్టోలో చంద్రబాబు తప్పుడు హామీలిచ్చారని, గతంలో మాదిరి మోసం చేస్తారని ఓటర్లకు వివరించాలన్నారు. జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు వల్ల రాష్ట్రం అప్పుల పాలవుతుందని, మరో శ్రీలంక మాదిరి తయారవుతుందని చెప్పిన చంద్రబాబు , ఇప్పుడు మన సంక్షేమ పథకాలను కాపీ కొట్టి , హామీలిస్తున్నారన్నారు. జగనన్న మరోసారి ముఖ్యమంత్రి అయితేనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, సర్పంచ్‌లు వెంకట్రాముడు, రామాంజనేయులు, ఎస్‌వీ నారాయణరెడ్డి, పరంధామరెడ్డి, బొమ్మన గోపాలరెడ్డి, ఎంపీటీసీలు, మండల నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిక


శింగనమల మండలం సి.బండమీదపల్లివాసులకు కండువాలు వేసి ఆహ్వానిస్తున్న సాంబశివారెడ్డి


పుట్లూరు మండలం కడవకల్లులో పార్టీలోకి చేరిన వారితో ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల: మండలంలోని సి.బండమీదపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు శెట్టిపల్లి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి నాలుగు కుటుంబాలు చేరాయి. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పార్టీలోకి చేరిన బుల్లే గోపీ, చిక్కెళ్ళ తిరుపాలు, కాయల సతీష్, నీరుగంటి రాము కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు విజయానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన నాయకులు చిక్కెళ్ల మహేంద్ర, గంగయ్య పాల్గొన్నారు.

పుట్లూరు: మండలంలోని కడవకల్లు గ్రామంలో గురువారం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి 10 కుటుంబాలు చేరాయి. గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు దేవా, రమేష్, అశోక్, సురేష్, యుగంధర్, రాజు, ప్రభుదాస్, రాము తదితరులకు రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.రాఘవరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఎం.వెంకటరామిరెడ్డి, నాయకులు నాగేశ్వరరెడ్డి, విశ్వనాథరెడ్డి, నాగముణి, మహేశ్వరరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, పెద్దోడు తదితరులు పాల్గొన్నారు.


జేసీ అనుచరులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న సాంబశివారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

వైఎస్సార్‌సీపీలోకి జేసీ అనుచరులు

బుక్కరాయసముద్రం: మండలంలోని నీలాంపల్లిలో గురువారం రాత్రి టీడీపీ నుంచి జేసీ దివాకర్‌రెడ్డి అనుచరులు కామిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, నాగలింగారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, గోపాల్‌రెడ్డి, రాజు, మరో 10 మంది వైఎస్సార్‌సీపీలోకి చేరారు. పార్టీలో చేరినవారికి ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, కండువాలు వేసి ఆహ్వానించారు.

గొడవలు లేకుండా ప్రశాంతంగా జీవించండి

యాడికి/పెద్దవడుగూరు: గ్రామాల్లో గొడవలు సృష్టించకుండా ప్రశాంతంగా జీవించాలని తాడిపత్రి డీఎస్పీ గంగయ్య రౌడీషీటర్లను హెచ్చరించారు. గురువారం యాడికి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్లకు డీఎస్పీ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున ఏమైనా సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టితే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ నాగార్జున రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పెద్దవడుగూరు మండలంలోని అప్పేచర్లలో నాయకుల ఇళ్లు, కళ్లాలు, పాడుబడిన ఇళ్లలో డీఎస్పీ గంగయ్య , యాడికి రూరల్ సర్కిల్ సీఐ రోషన్, ఎస్ఐ శ్రీనివాసులు సోదాలు నిర్వహించారు. అనంతరం రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మొద్దు


మాట్లాడుతున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య. చిత్రంలో అభ్యర్థి వీరాంజనేయులు

బుక్కరాయసముద్రం: చంద్రబాబు మరోసారి ప్రజలను నమ్మించి మోసం చేయడానికి మోసపూరిత హామీలిస్తున్నారని, వాటిని ప్రజలెవ్వరూ నమ్మొద్దని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య కోరారు. గురువారం మండలంలోని కొట్టాలపల్లిలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. పైలా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు కుట్రలు చేస్తారన్నారు. ప్రజలను నమ్మించేందుకు రకరకాలుగా పన్నాగాలు పన్నుతారన్నారు. మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే రూ.9 లక్షల కోట్లు ఖర్చు అవుతాయన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదన్నారు. చంద్రబాబు సీఎం అయ్యే ప్రసక్తే లేదన్నారు. ఎటూ అధికారంలోకి రాలేమని తెలిసి చంద్రబాబు నోటికి వచ్చిన హామీలను ప్రజలకు చెబుతున్నారన్నారు. 2014లో 600 హామీలిచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. అధికారంలోకి వచ్చిన చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. ప్రజలను మోసం చేయడానికి సూపర్ సిక్స్ అంటూ మోసం చేయడానికి వస్తున్న చంద్రబాబు, టీడీపీ నాయకులను నిలదీయాలన్నారు. సీఎం వైఎస్ జగనన్న మేనిఫెస్టోను బైబిలా, ఖురాన్, భగవద్గీతలా భావించి మేనిఫెస్టోలో చెప్పిన 99 శాతం హామీలను అమలు చేసి చూపించారన్నారు. జగనన్న చెప్పిందే చేస్తాడు..చేసేదే చెప్తాడని ప్రజలు నమ్ముతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ భూస్థాపితం కాబోతోందన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ క్లీన్ స్వీప్ చేయబోతోందన్నారు. శింగనమల నియోజక వర్గంలో వీరాంజినేయులు అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారన్నారు. ఒక టిప్పర్ డ్రైవర్‌కు సీఎం వైఎస్ జగన్ పార్టీ టిక్కెట్ కేటాయించడంతో పేద వర్గాలంతా వీరాంజినేయులు అభ్యర్థిత్వం పట్ల సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అంకే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'మన ఊరికి మన వీరా'

గార్లదిన్నె: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మండలంలో మన ఊరికి మన వీరా కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం 7.30 గంటలకు కనంపల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ప్రచారం ప్రారంభిస్తారన్నారు. అనంతరం పాపినేపాళ్యం, కల్లూరు, ఎగువపల్లి గ్రామాల్లో ప్రచారం చేస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల నాయకులు ,కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

సజావుగా సర్వసభ్య సమావేశం

యల్లనూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి , ఎంపీపీ గంగాదేవి, ఎంపీడీఓ వీరరాజు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో తాగునీరు, ఉపాధిహామీ పథకాల ప్రాముఖ్యతను చదివి వినిపించారు. ఏపీఓ షబ్బీర్‌బాషా, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుప్రజారెడ్డి, వైఎస్ ఎంపీపీ రంగయ్య, ఎంపీటీసీలు తిమోతి, రమాదేవి, లక్ష్మీదేవి, ఆదినారాయణరెడ్డి, మస్తాన్‌బీ, హౌసింగ్ ఏఈ సుప్రజ, పీఆర్ జేఈ నరేంద్ర, సర్పంచులు పాల్గొన్నారు.

నార్పల: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నాగేశ్వరావు అధ్యక్షన సర్వసభ్య సమావేశం గురువారం సజావుగా సాగింది. సమావేశానికి జెడ్పీ వైస్ చైర్మన్ నాగరత్నమ్మ, సర్పంచులు,ఎంపీటీసీలు హాజరయ్యారు. మండల వ్యాప్తంగా ఉన్నా పలు సమస్యలను వారు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీడీఓ రాముడు మాట్లాడుతూ మండలవ్యాప్తంగా తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

27వ వార్డులో ప్రచారం

తాడిపత్రిరూరల్: పట్టణంలోని 27వ వార్డులో గురువారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జిలాన్‌బాషా, వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ జాకీర్, నాయకులు ఆయూబ్‌బాషా ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డిని మరోసారి గెలిపించాలన్నారు. బూటకపు హామీలతో ఓట్లు అడుతున్న టీడీపీ నాయకుల మాటలు నమ్మొద్దన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు చారిత్రక అవసరం

యాడికి: రాష్ట్రానికి అన్ని విధాలా మేలు జరగాలంటే మరోసారి జగనన్న ముఖ్యమంత్రి కావాల్సిన చారిత్రక అవసరని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో వెంగమనాయుడి కాలనీ, రాఘవేంద్ర కాలనీలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, లాలెప్ప కాలనీ, ఆస్పత్రి కాలనీలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బాలా రమేష్ బాబు స్థానిక కార్యకర్తలతో కలసి ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలన్నారు. అలాగే మండల పరిధిలోని కోనుప్పలపాడు గ్రామంలో జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, భోగాతి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కోనా జగదీశ్వర రెడ్డి, కోనా వెంకటశివారెడ్డి, బాలగంగయ్య తదితరులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. రాయలచెరువు గ్రామంలో తలారి నాగేష్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ప్రచారం చేశారు. జీసీఎస్ మండల కన్వీనర్ శివప్రసాద్ మండలంలోని వి.పెండేకల్ గ్రామంలో ప్రచారం చేశారు. వేములపాడు గ్రామంలో సాంబశివుడు, అమర్, రమానందరెడ్డి తదితరులు ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన కోరారు. కార్యక్రమంలో యాడికి సర్పంచు అనురాధ, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీలు వెంకటనాయుడు, నాగరాజు, వడ్డే శంకర్, సుబ్బారెడ్డి, రవి శంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, శేఖర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, మహేష్, అరుణ్, రామాంజులరెడ్డి, ఫరూక్, పెద్దపేట లక్ష్మిదేవి, శివయ్య, రవికాంత్, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

పెద్దపప్పూరు: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా శంకర నారాయణ, ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు.గురువారం మండలంలోని పెద్దయక్కలూరు, చెర్లోపల్లి, కొండాపురం, తురకపల్లి, రెడ్డిపల్లి, చిన్నయక్కలూరు, దేవునిఉప్పలపాడు, వరదాయపల్లి గ్రామాల్లో వారు ప్రచారం ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూర్తిరెడ్డి, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెకరట్రీ రవిప్రసాద్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ అమర్‌నాథ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, సర్పంచులు రామేశ్వర్ రెడ్డి,కాటమయ్య, వెంకటరాముడు, వరదాయపల్లి శివారెడ్డి,నామనాంకపల్లి రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

గార్లదిన్నె: ప్రజలు ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని యర్రగుంట్ల పీహెచ్‌సీ డాక్టర్ దిలీప్ కుమార్ సూచించారు.గురువారం మండల పరిధిలోని మర్తాడు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో 104 వాహన సేవలు నిర్వహించారు. అనంతరం ఎండ తీవ్రతపై గ్రామంలో ర్యాలీచేసి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి నాగేశ్వరయ్య, పీహెచ్ఎన్ అరుణ, ఏఎన్ఎంలు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నాటుసారా విక్రేత అరెస్టు

యాడికి: మండలంలోని గుడిపాడు గ్రామ శివారులో నాటుసారా విక్రయిస్తున్న దండు తిరుపాలు అరెస్టు చేసినట్లు సీఐ నాగార్జున రెడ్డి గురువారం తెలిపారు. అతడి నుంచి 8 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచారంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు


పోరాటకాలనీలో ప్రచారంలో పాల్గొన్న హర్షవర్ధన్‌రెడ్డి


పాతకోటలో ప్రచారం చేస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి


టైలర్స్ కాలనీలో ప్రచారం చేస్తున్న సాయి అర్చితారెడ్డి

తాడిపత్రిరూరల్: పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో గురువారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పట్టణంలోని జయనగర్ కాలనీ, ఓంశాంతి నగర్‌లో ఎమ్మెల్యే సతీమణి రమాదేవి, టైలర్స్ కాలనీ, 36వ వార్డుల్లో ఎమ్మెల్యే కోడళ్లు అర్చితారెడ్డి, అమృతారెడ్డి, పాతకోట, పోరాటకాలనీల్లో ఎమ్మెల్యే కుమారులు హర్షవర్ధన్‌రెడ్డి, సాయిప్రతాప్‌రెడ్డి ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమం ద్వారా ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిందన్నారు. సంక్షేమంతోపాటు అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించాలన్నారు. పట్టణంలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి అనుసరిస్తున్న విధానాల వల్ల అభివృద్ధితోపాటు ప్రశాంత వాతావరణం నెలకొందని ప్రజలకు వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా పెద్దారెడ్డిని గెలిపించాలని వారు కోరారు.